క్లుప్తంగా

రహదారికి మరమ్మతు



వాజేడు: తెలంగాణ, ఛత్తీస్‌గఢ్ 163 నంబర్ జాతీయ రహదారికి మరమ్మతులను చేపట్టారు. జాతీయ రహదారి పలు చోట్ల తారు లేచి పోయి ప్రమదకరంగా మారింది. దీంతో మండల పరిధిలోని దూలాపురం నుంచి జాతీయ రహదారి మరమ్మతు పనులను చేపట్టారు. తారు లేచి పోయిన చోట తారు వేస్తున్నారు.

సామర్థ్యాలను పెంపొందించడమే లక్ష్యం

కన్నాయిగూడెం: విద్యార్థుల విద్య సామర్థ్యాలను పెంపొందించడమే తొలిమెట్టు లక్ష్యం అని జిల్లా విద్యాశాఖ క్వాలిటీ కో ఆర్డినేటర్ బద్దం సుదర్శన్ అన్నారు. గురువారం మండలంలోని బుట్టాయిగూడెం, చింతగూడెం, గుర్రేవుల ముప్పనపల్లిలోని పాఠశాలలను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రాథమిక పాఠశాలలో ప్రతీ వారంలో ఐదు రోజుల భోదన తర్వాత ఆరో రోజు వారంతర పరీక్ష నిర్వహించాలన్నారు. పదోతరగతి విద్యార్థులకు ఉదయం, సాయంత్రం ప్రత్యేక తరగతులు నిర్వహించాలని తెలిపారు.

మంచి మార్గాన్ని ఎంచుకోవాలి

ఏటూరునాగారం: విద్యార్థులు మంచి మార్గాన్ని ఎంచుకొని ముందుకువెళ్లాలని ఎస్సై గుర్రం కృష్ణ ప్రసాద్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలోని విద్యార్థులకు మత్తు పదార్థాలు, వివిధ రకాల అంశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పాఠశాలను దేవాలయంగా భావించి అన్ని రకాల విద్యాబుద్ధులను నేర్చుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం సాంబశివరావు తదితరులు ఉన్నారు.

వాహనాల తనిఖీ



చిట్యాల: ప్రతి వాహనదారుడు తప్పకుండా అనుమతి పత్రాలు కలిగి ఉండాలని ఏఎస్సై మధుసూదన్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో వాహనాల తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి వాహనాదారుడు హెల్మెట్ తప్పకుండా ధరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది యాకన్న, రవి, వీరారెడ్డి, లింగన్న తదితరులు పాల్గొన్నారు.

నిబంధనల ప్రకారమే నిర్వహించాలి

కన్నాయిగూడెం: మండలంలో నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాలను నిబంధనల ప్రకారమే నిర్వహించాలని ఎంపీపీ జనగం సమ్మక్క అన్నారు. మండలంలోని గుర్రేవుల వద్ద నిర్వహిస్తున్న కొనుగోలు కేంద్రాన్ని ఎంపీపీ జనగం సమ్మక్క కాంగ్రెస్ నాయకులతో కలిసి గురువారం తనిఖీ చేశారు. కొనుగోలు కేంద్రంలో ఎలాంటి అవకతవకలు జరిగిన చర్యలు తప్పవని హెచ్చరించారు. జెడ్పీటీసీ కరన్ చందుగాంధీ, కాంగ్రెస్ మండల ఇన్‌చార్జ్ జాడి రాంబాబు, టౌన్ అధ్యక్షుడు మంగళారపు సత్యం, నాయకులు ఆలం చిరంజీవి, బొగ్గుల సుధాకర్, సునార్కని పెద్ద మల్లయ్య, సత్యనారాయణ, శ్రీధర్, నాగేష్ పాల్గొన్నారు.

'గంజాయి గుట్టు చెప్పండి.. బహుమతి పొందండి'

కాళేశ్వరం: గంజాయి గుట్టు చెప్పి బహుమతి పొందాలని కాళేశ్వరం ఎస్సై జె.లక్ష్మణ్‌రావు అన్నారు. గురువారం ఆయన మాట్లాడుతూ.. యువత గంజాయి, ఇతర దురలవాట్లకు బానిసలై జీవితాలు నాశనం చేసుకుంటున్నారని అన్నారు. ఎవరైనా గంజాయి రవాణా గుట్టు తమకు తెలిపితే వారి సమాచారం, వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచి బహుమతి అందజేస్తామన్నారు.

విద్యుదాఘాతంతో పాడిగేదె మృతి

చిట్యాల: మండలంలోని చింతకుంటరామయ్యపల్లి గ్రామానికి చెందిన బొంపెల్లి లక్ష్మణ్‌రావుకు చెందిన పాడిగేదె విద్యుదాఘాతంతో గురువారం మృతి చెందింది. బాధితుడి వివరాల ప్రకారం.. రోజువారి లాగే పాడి గేదెను మేతకోసం తీసుకుపోతుండగా రోడ్డు పక్కనే ఉన్న ట్రాన్స్‌ఫార్మర్ ఎర్త్‌వైర్‌కు తగిలి అక్కడిక్కడే మృతి చెందిందని తెలిపారు. విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం మూలంగానే పాడిగేదె మృత్యువాత పడిందన్నారు. గేదె విలువ రూ.50వేలు ఉంటుందని ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.

అపరిశుభ్రంగా డ్రెస్సింగ్ గదులు

- గతంలో వరదలకు మునిగిన రూంలు
- పేరుకుపోయిన బురద
- మరమ్మతుకు మంజూరు కాని నిధులు



నిరుపయోగంగా ఉన్న డ్రెస్సింగ్ గదులు

ఎస్ఎస్ తాడ్వాయి: మేడారంలోని జంపన్నవాగు వద్ద దుస్తులు మార్చుకునేందుకు శాశ్వతంగా నిర్మించిన గదుల మరమ్మతులకు నిధులు మంజూరు కాకపోవడంతో అపరిశుభ్రంగా దర్శనమిస్తున్నాయి. ప్రతిఏటా జాతరలో జంపన్నవాగులో పుణ్యస్నానాలు ఆచరించిన భక్తులు దుస్తులు మార్చుకునేందుకు జంపన్నవాగు స్నాన ఘట్టాల వద్ద మూడు ప్రదేశాల్లో గత మహాజాతరలో శాశ్వత డ్రెస్సింగ్ గదులను నిర్మించారు. గత ఏడాది జూన్‌లో కురిసిన భారీ వర్షాలకు జంపన్నవాగు భారీ వరదకు డ్రెస్సింగ్ గదులు నీట మునిగి బురద పేరుకుపోవడంతో పాటు విద్యుత్ సౌకర్యం కూడా లేకుండా పోయింది. వాటిని ఈ సారి జాతరలో భక్తులకు అందుబాటులోకి తీసుకువచ్చేందుకు మరమ్మతులు చేయించాల్సిన అధికారులు ఆ విషయాన్నే మరిచిపోయారు. అన్ని ఏర్పాట్లకు నిధులు కేటాయించిన అధికారులు జంపన్నవాగులో స్నానాలు చేసే మహిళా భక్తులు దుస్తులు మార్చుకునే డ్రెస్సింగ్ గదులను మాత్రం ఒక పైసా కూడా కేటాయించలేదు. గిరిజన సంక్షేమ శాఖ అధికారులు వాటి మరమ్మతులు చేసేందుకు నిధుల మంజూరుకు ప్రతిపాదనలు సిద్ధం చేసి కలెక్టర్‌కు సమర్పించినా నిధులు మంజూరు కాలేదు. త్వరగా నిధులు మంజూరు చేసి మరమ్మతులు చేపట్టాలని భక్తులు కోరుతున్నారు.

స్వామి వివేకానంద జయంతి



నివాళులర్పిస్తున్న విద్యార్థులు

ములుగురూరల్: మండల పరిధిలోని బరిగెలపల్లి ఎంపీపీఎస్ పాఠశాలలో హెచ్ఎం కొత్తపల్లిపోషన్న ఆధ్వర్యంలో స్వామి వివేకానంద జయంతి వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సర్పంచ్ గరిగ లత నర్సింగరావు, పాఠశాల ఉపాధ్యాయులు, వివేకానంద చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నిర్వహించిన ముగ్గుల పోటీలు, విద్యార్థులతో విద్యాబోధన, సాంస్కృతిక కార్యక్రమాలను వీక్షించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పోరిక రతన్‌సింగ్, మంద రాజు, అంగన్‌వాడీ టీచర్ ప్రమీల, శిరీష, విద్యార్థుల తల్లి దండ్రులు పాల్గొన్నారు.

లారీ డ్రైవర్ల నిరసన



నిరసన తెలుపుతున్న లారీ డ్రైవర్లు

ములుగురూరల్: కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన జీఓ 106/2ను వెంటనే రద్దు చేయాలని కోరుతూ మహ్మద్‌గౌస్‌పల్లి, కటాక్షపూర్ లారీ డ్రైవర్లు గురువారం సమ్మె చేపట్టారు. కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన కొత్త చట్టాన్ని వెంటనే రద్దు చేయాలని లేని పక్షంలో సమ్మెను ఉధృతం చేస్తామని హెచ్చరిస్తు ప్రధాన రోడ్డుపై ఫ్లెక్సీలు చేపట్టి నిరసన వ్యక్తం చేశారు. లారీ డ్రైవర్ల ప్రెసిడెంట్ తోట భిక్షపతి, వైస్ ప్రెసిడెంట్ కోల కోటి, కమిటీ సభ్యులు రతీష, ఆకుల శ్రీను, మర్రి రమేష్, అజ్మీరా రవి, ఎసె స్‌రాజు, గాజుల సాంబయ్య, వాడుకాల రాజు, రమేష్, సలేంద్ర భిక్షపతి, తదితరులు పాల్గొన్నారు.

ఎస్సైని కలిసిన కాంగ్రెస్ నాయకులు



ఎస్సైని సన్మానిస్తున్న కాంగ్రెస్ నాయకులు

ఎస్ఎస్ తాడ్వాయి: తాడ్వాయి నూతన ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన శ్రీకాంత్‌రెడ్డిని కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. పార్టీ మండల అధ్యక్షుడు బొల్లు దేవేందర్ ఆధ్వర్యంలో నాయకులు ఎస్సైకి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. శాంతి భద్రతల పరిరక్షణను పార్టీలకు అతీతంగా సహకరించాలని ఎస్సై కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా అధ్యక్షురాలు రేగ కల్యాణి, పీఏసీఎస్ చైర్మన్ పులి సంపత్, బ్లాక్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు ముజాఫర్ హుసేన్, పీఏసీఎస్ మాజీ చైర్మన్ సాంబయ్య, సర్పంచ్ ఇర్ప సునీల్, మండల ఉపాధ్యక్షుడు నాగేశ్వర్‌రావు, జిల్లా సీనియర్ నాయకులు తాండాల శ్రీను, ఎస్టీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి పీరిల వెంకన్న, డైరెక్టర్లు సిద్దిరెడ్డి, జగన్, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

సన్మానం



సన్మానిస్తున్న గ్రామస్తులు

గోవిందరావుపేట: మహజన సోషలిస్ట్ పార్టీ జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికైన మడిపల్లి శ్యాంబాబును గురువారం మండల కేంద్రంలోని పస్రా గ్రామంలో సన్మానం చేశారు. ఎంపీపీ సూడి శ్రీనివాస్ రెడ్డి, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి కర్ర సాంబశివరావు, బీఆర్ఎస్ జిల్లా నాయకుడు బొమ్మగాని శ్రీనివాస్, నాయకులు మెతుకు కృష్ణ, కుమ్మరి సంఘం నాయకులు సాంబయ్య, ముసిబ్ తదితరులు ఉన్నారు.

పాఠశాల అభివృద్ధి దాతకు సన్మానం



లింగమూర్తిని సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

మంగపేట: మండలంలోని రాజుపేట జెడ్పీ ఉన్నత పాఠశాల అభివృద్ధి కోసం విరాళాలు అందించిన దాత కొమురవెల్లి లింగమూర్తిని పాఠశాల హెచ్ఎం రావుల భాస్కర్‌రావు ఆధ్వర్యంలో పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామ ప్రముఖులు గురువారం శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా హెచ్ఎం భాస్కర్‌రావు మాట్లాడారు. దాత లింగమూర్తి చదువుకున్న పాఠశాల అభివృద్ధికి చేయూత ఇవ్వాలన్న సంకల్పంతో రూ.60,000ల తో పాఠశాలకు ఫర్నీచర్, విద్యార్థులకు ప్రత్యేకమైన స్కూల్ యూనిఫామ్‌లను అందించినట్లు తెలిపారు. ఉపాధ్యాయులు పాయం వీరనారాయణ, బాలాజీ, లక్ష్మీనారాయణ, గద్దం శ్రీనివాస్, జమున, పావని, రాజ్యలక్ష్మి, పద్మ, లావణ్య, సుజాత, స్రవంతి, మహాదేవి, గ్రామస్తులు అశోక్ రెడ్డి, ఉండవల్లి రమేష్, వెంకన్న, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

గోవిందరావుపేట: మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆదర్శ పాఠశాలలో 6వ తరగతి నుంచి 10వ తరగతి ప్రవేశ పరీక్షకు ఆన్‌లైన్ దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు చల్వాయి మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ నిజాముద్దీన్ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ నెల 12నుంచి ఫిబ్రవరి 22 వరకు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. 6వ తరగతిలో ప్రవేశానికి ఏప్రిల్ 7న ఉదయం 10 నుంచి 12 గంటల వరకు, 7 నుంచి 10వ తరగతిలో ప్రవేశానికి మధ్యాహ్నం 2 నుంచి 4 గంటల వరకు పరీక్ష నిర్వహించనున్నట్లు తెలిపారు.

బాధిత కుటుంబాలను పరామర్శ



పార్వతి మృతదేహం వద్ద నివాళులర్పిస్తున్న అశోక్

ములుగు రూరల్/గోవిందరావుపేట: ములుగు మండలం పెగడపల్లి గ్రామానికి చెందిన మీసుగు సాంబయ్య, గోవిందరావుపేట మండలం తాతయ్యపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకురాలు పార్వతి అనారోగ్యంతో మృతి చెందారు. దీంతో బాధిత కుటుంబాలను కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్ గురువారం పరామర్శించారు. కాంగ్రెస్ కిసాన్ జిల్లా అధ్యక్షుడు గొల్లపెల్లి రాజేందర్ గౌడ్, రేగ కల్యాణి, శ్రీనివాస్ రెడ్డి, చాంద్ పాషా, గోవిందరావుపేట మండల అధ్యక్షుడు పాలడుగు వెంకటకృష్ణ, వర్కింగ్ ప్రెసిడెంట్ రసపుత్ సీతారాం నాయక్, కనతల నాగేందర్ రావు, జెట్టి సోమయ్య, పెండెం శ్రీకాంత్ పాల్గొన్నారు.

దరఖాస్తుల ఆన్‌లైన్ నమోదు పరిశీలన



ఆన్‌లైన్ నమోదును పరిశీలిస్తున్న ఎంపీడీఓ

రేగొండ: ప్రజాపాలనలో వచ్చిన దరఖాస్తుల ఆన్‌లైన్ నమోదు ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని ఎంపీడీఓ సురేందర్‌గౌడ్ అన్నారు. గురువారం మండల పరిషత్ కార్యాలయం, ఐకేపీ కార్యాలయం, మీసేవ కేంద్రాల్లో ప్రజాపాలన దరఖాస్తుల ఆన్‌లైన్ నమోదు కార్యక్రమాన్ని పరిశీలించారు. ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి ఎలాంటి తప్పులకు ఆస్కారం లేకుండా నమోదు ప్రక్రియ పూర్తి చేయాలని ఆపరేటర్లకు సూచించారు. ఆయన వెంట మండల పంచాయతీ అధికారి రాంప్రసాద్ ఉన్నారు.

అర్హులందరికీ పథకాలు అందాలి

మల్హర్: కేంద్రం ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు అర్హులందరికీ చేరేందుకు అధికారులు సమన్వయంతో పని చేయాలని వికసిత్ భారత్ సంకల్ప యాత్ర జిల్లా ప్రభారీ అధికారి దీక్షిత్ అన్నారు. మండలంలోని కొయ్యూరు కమ్యూనిటీ హాల్ ఆవరణలో కొయ్యూరు తెలంగాణ గ్రామీణ బ్యాంకు ఆధ్వర్యంలో గురువారం వికసిత్ సంకల్ప యాత్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా దీక్షిత్ మాట్లాడాతూ.. కేంద్ర ప్రభుత్వం అందిస్తోన్న సుకన్య సమృద్ధి యోజన, ప్రధాన మంత్రి సురక్షా బీమా యోజన, పీఎం కిసాన్ సమ్మాన్ నిధి, పీఎం ఆవాస్ యోజన, పీఎం జన్‌ధన్, అటల్ పింఛన్ యోజన తదితర పథకాలను కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిదన్నారు. అర్హత ఉన్న వారు పథకాలు లబ్ధి పొందకుండా మిగిలిపోకూడదనే గొప్ప లక్ష్యంతో వికసిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమాన్ని ప్రధానమంత్రి నరేంద్రమోదీ ప్రారంభించారాని స్పష్టం చేశారు. ఈ పథకాలపై అవగాహన కల్పించడానికే గ్రామల్లో ప్రొజెక్టర్లు ఏర్పాటు చేసి ప్రభుత్వం చేపట్టిన, చేపట్టే పథకాలు, సౌకర్యాలు వివరిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. అలాగే డ్రోన్‌లతో పంట పొలాలకు పురుగుల మందుల పిచికారీ, డ్రోన్లకు బ్యాంకు ద్వారా రుణ సదుపాయలు కల్పిస్తున్నట్లు వివరించారు. ఎంపీపీ చింతలపల్లి మల్హల్‌రావు, తహసీల్దార్ శ్రీనివాస్, ఎంపీడీఓ నరసింహమూర్తి, సర్పంచ్ సిద్ధి లింగమూర్తి ఉన్నారు.


టాలెంట్ టెస్టు పోస్టర్ ఆవిష్కరణ



పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఉపాధ్యాయులు

మహాముత్తారం: శాస్త్రీయ వేదిక ఆధ్వర్యంలో విద్యార్థులకు నిర్వహించే చెకుముకి సైన్స్‌టాలెంట్ పోస్టర్‌ను మండలకేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం ఎంపీడీఓ పెద్ది ఆంజనేయులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థుల్లో శాస్త్రీయ ఆలోచనలు పెంపొందించడానికి, పరిశీలన శక్తిని సైన్స్ అధ్యయనాన్ని ప్రోత్సహించడానికి ఇలాంటి టాలెంట్ టెస్టులు దోహదపడుతాయని అన్నారు. 8, 9, 10 తరగతుల విద్యార్థులకు పాఠశాల స్థాయిలో ఈనెల 19న, మండల స్థాయిలో 27న, జిల్లా స్థాయిలో ఫిబ్రవరి 3న నిర్వహించే పరీక్షల్లో జిల్లాలోని అన్ని ఉన్నత పాఠశాలల్లోని విద్యార్థులు పాల్గొనే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు ఎండీ మౌలానా, సీనియర్ ఉపాధ్యాయుడు అనిల్, మండల జన విజ్ఞాన కన్వీనర్ హెచ్ దేవ్‌సింగ్, పీఈటీ విజయలక్ష్మి, ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు.

ఆన్‌లైన్‌లో ధ్యానం, యోగా



క్యూఆర్‌కోడ్ పత్రాన్ని అందిస్తున్న మాధవి

భూపాలపల్లి రూరల్: స్వామి వివేకనంద జయంతిని (యువజన దినోత్సవాన్ని పురస్కరించుకొని) జిల్లా కేంద్రంలోని హార్ట్‌ఫుల్‌నెస్ సంస్థ ధ్యాన కేంద్రం ఆధ్వర్యంలో ఆన్‌లైన్ ద్వారా యువతకు ఉచితంగా ధ్యానం, యోగ చేసుకునే అవకాశం కల్పించినట్లు సంస్థ జిల్లా కోఆర్డినేటర్ సీహెచ్ రవీందర్, సెంటర్ కోర్డినేటర్ మాధవి తెలిపారు. గురువారం వారు జిల్లా కేంద్రంలోని జూనియర్, డిగ్రీ కళాశాల్లో ధ్యానంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఆసక్తిగల యువకులు క్యూఆర్ కోడ్ ద్వారా పేర్లు రిజిస్టేషన్ చేయించుకోవాలన్నారు. వివరాలకు 94921 10030, 85010 44324 నంబర్లను సంప్రదించాలని కోరారు.

ఎల్ఓసీ అందజేత

మహాముత్తారం: మండలంలోని ములుగుపల్లి గ్రామానికి చెందిన దడిగెల సదికొన్ని రోజులుగా నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. దీంతో సదికి వైద్య ఖర్చుల నిమిత్తం రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు సీఎంఆర్ఎఫ్ ద్వారా రూ.లక్ష 25వేల ఎల్ఓసీని మంజూరు చేశారు. కాగా శ్రీధర్‌బాబు ఆస్పత్రి సహాయకుడు సచిన్ గురువారం బాధిత కుటుంబానికి ఎల్ఓసీని హైదరాబాద్‌లో అందజేశారు.

ట్రస్టు బోర్డులో అవకాశం కల్పించాలి



సమావేశంలో పాల్గొన్న కమిటీ సభ్యులు

వెంకటాపురం(కె): మేడారం జాతర ట్రస్టు బోర్డులో ఎదిర పగిడిద్ద రాజు ఆలయ కమిటీ సభ్యులకు అవకాశం కల్పించాలని ఆలయ కమిటీ సభ్యుడు (తలపతి పర్శిక) తిరుపతి అన్నారు. గురువారం ఎదిర పగిడిద్ద రాజు ఆలయ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మేడారం జాతరకు ఎదిర పగిడిద్ద రాజును గద్దె మీదకు ఆహ్వానించాలని అన్నారు. ఇలవేల్పుల సమ్మేళనంలో పాల్గొనే ప్రతీ ఒక్క ఇలవేల్పుకు రూ.60 వేలు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు పర్శిక పుల్లయ్య, జగన్నాథం, రాజారావు, రామారావు, సూర్యరావు, కామేశ్వరావు కన్నయ్య తదితరులు ఉన్నారు.

క్రీడలతోనే మానసికోల్లాసం



క్రీడలను ప్రారంభిస్తున్న ఎంపీపీ జనగం సమ్మక్క

కన్నాయిగూడెం: క్రీడలతోనే మానసికోల్లాసం లభిస్తుందని ఎంపీపీ జనగం సమ్మక్క అన్నారు. మండలంలోని బుట్టాయిగూడెం గ్రామ పంచాయతీలో ఆదివాసీ నాయకపోడు యూత్ సంఘం ఆధ్వర్యంలో గురువారం వాలీబాల్ పోటీలను నిర్వహించారు. ఈ పోటీలను ఏటూరునాగారం, కన్నాయిగూడెం, వాజేడు, వలిమెల నాలుగు మండలాల క్రీడాకారులకు నిర్వహిస్తున్నట్లు నాయకుడు గుంటి రాజు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంపీపీ సమ్మక్క, ఎస్సై సురేష్ పాల్గొని రెబ్బన్ కట్ చేసి ప్రారంభించి మాట్లాడారు. క్రీడల్లో గెలపోటములు సహజం అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, యువత, ప్రజాప్రతినిధులు, ఆదివాసీ నాయకపోడు నాయకులు పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న ఉపాధ్యాయులు



మంగపేట: క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న శ్రీనివాస్

కన్నాయిగూడెం: మండలంలోని గిరిజన ఆశ్రమ పాఠశాలలో ఉపాధ్యాయ క్యాలెండర్‌ను ప్రధానోపాధ్యాయుడు సంతోష్ ఆధ్వర్యంలో గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నూతన ప్రభుత్వం కొలువుదీరిన సందర్భంగా సీపీఎస్ విధానాన్ని రద్దుచేసి ఉపాధ్యాయులకు ఇచ్చిన హామీలను నెరవేర్చి అండగా నిలువాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బానోత్ శ్రీనువాస్, సత్యం, వెంకన్న, రామారావు, రాజు తదితరులు పాల్గొన్నారు.

మంగపేటలో..

మంగపేట: మండల కేంద్రంలోని బ్రాహ్మణపల్లి గిరిజన బాలుర ఆశ్రమ పాఠశాలలో గిరిజన సంక్షేమ ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో రూపొందించిన 2024 నూతన సంవత్సర క్యాలెండర్‌ను హెచ్ఎం కల్తి శ్రీనివాస్ గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సర్వీస్‌లో ఉన్న ఉపాధ్యాయులకు ప్రత్యేక టెట్‌ను నిర్వహించి ప్రమోషన్ ఇచ్చే విధంగా సంఘ నాయకులు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు నల్లెబోయిన కోటయ్య, ప్రధాన కార్యదర్శి జబ్బ రవి, ఉపాధ్యక్షుడు సున్నం బుచ్చయ్య, రాష్ట్ర మహిళా కార్యదర్శి పూనెం వరలక్ష్మి, మహిళా ఉపాధ్యక్షురాలు మల్లెల అనసూయ, ఉపాధ్యాయులు సున్నం నాగేశ్వర్‌రావు, తోలెం బొర్రయ్య, మంకిడి రాజశేఖర్, వర్షిక సంపత్, కొండ రామయ్య, రంజిత్, అశోక్, సూర్యనారాయణ, జవహర్‌లాల్, రాజేశ్వరి, లక్ష్మి పాల్గొన్నారు.

పిల్లలతో పనులు చేయిస్తే కేసులు



షాపులో ఆరా తీస్తున్న ఎస్సై షా-ఖాన్

టేకుమట్ల: పిల్లలను పనిలో పెట్టుకుంటే కేసులు నమోదు చేస్తామని ఎస్సై షా-ఖాన్ అన్నారు. గురువారం మండలంలోని పలు గ్రామాల వ్యాపార సముదాయాల్లో జిల్లా చైల్డ్ హెల్ప్‌లైన్ బృందంతో కలిసి ఆపరేషన్ ముస్కాన్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కిరాణం, హోటళ్లు, ఇటుక బట్టీలు, భవన నిర్మాణ పనుల్లో 14 సంవత్సరాలలోపు పిల్లలతో పనులు చేయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పిల్లలు వయస్సుకు మించి పనులు చేస్తే భవిష్యత్‌లో అనారోగ్య సమస్యలతో తీవ్ర ఇబ్బందులు పడుతారన్నారు. శారీరకంగా, మానసికంగా ఒత్తిడికిలోనై ఇబ్బందులు పడుతారని పిల్లల తల్లిదండ్రులు గమణించాలని కోరారు. నిబంధనలకు విరుద్ధంగా ఎవరైనా చిన్న పిల్లలతో పనులు చేపిస్తే రూ.50వేల జరిమానాతో పాటు, జైలుశిక్ష పడుతుందని అన్నారు. గ్రామాల్లో ఎక్కడైనా బాల కార్మికులు కనిపిస్తే చైల్డ్ హెల్ప్‌లైన్ టోల్ ఫ్రీ నంబర్ 1098కి సమాచారం అందించాలని కోరారు. ఆయన వెంట చైల్డ్ హెల్ప్‌లైన్ బృందం చంద్రకళ, శ్రీనివాస్, రాజు, శ్రీను, ప్రశాంత్, తదితరులు ఉన్నారు.

పత్రికా ప్రకటన

[illegible] W.P.No.28955 ఆఫ్ 2023 [illegible] 29.09.2023 [illegible] 06.09.2023 [illegible] 14, 19(1)(g) [illegible] 300 ఎ [illegible]

భూమిని కోల్పోయినవారు మరియు WP No 28955 of 2023 లోని రిట్ పిటిషనర్లు:

1. కొట్ల మౌనిక D/o కొట్ల సంపత్. 2. కొట్ల పవన్ కళ్యాణ్ S/o కొట్ల సంపత్

[illegible]

కొట్ల మౌనిక — WP No. 28955 of 2023 లోని పిటిషనర్

కొట్ల పవన్ కళ్యాణ్ — WP No. 28955 of 2023 లోని పిటిషనర్

సం/- M/s. [illegible], అడ్వకేట్స్, [illegible] # 11-3-926, [illegible], హైదరాబాద్-500001, టి.ఎస్., ఇండియా.